గంగమ్మ ఒడికి గణపయ్యలు

- శోభాయమానంగా వినాయక విగ్రహాల నిమజ్జనం
- వేలం పాటల్లో లక్షల్లో పలికిన లడ్డూలు

మనికొండ/ బండ్లగూడ, సెప్టెంబర్ 17 : పదకొండు రోజుల పాటు పూజలందుకున్న గణపయ్యలు మంగళ వారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల పరిధిలోని పత్తికుంట, పల్లె చెరువు, మిరాలం ట్యాంక్ వద్ద వినాయక నిమజ్జనాలు చేశారు.

ఎర్రగడ్డ : వినాయక విగ్రహాల ఊరేగింపు ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలో శోభాయమానంగా కొనసాగింది. పలు చోట్ల స్వాగత వేదికలను ఏర్పాటు చేసి ఊరేగింపు నకు స్వాగతం పలికారు. ఎర్రగడ్డ జాతీయ రహదారిపై ఎర్రగడ్డ శాంతి సంఘం ఆధ్వర్యంలో భారీ వేదికను ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు గంట మల్లేశ్, సల హాదారుడు కె.బాల్‌రెడ్డి, చైర్మన్ నారాయణ వినాయక విగ్రహాల వాహనాలకు స్వాగతం పలికారు.

హయత్‌నగర్ : భూలక్ష్మి ఆలయం వద్ద భక్తులకు పులిహోర, లడ్డూలు పంపిణీ చేస్తున్న కమిటీ నాయకులు

మణికొండలో రూ. 9,99,999లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న దిలీప్‌రెడ్డి

మణికొండ :ఖానాపురంలో లడ్డూను రూ.9.52లక్షలకు కౌవసం చేసుకొన్న శంకరిరాజు

తిరుమలహిల్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వేలం పాటలో లడ్డూను రూ. 5.31లక్షలకు దక్కించుకున్న కస్తూరి రాములు. –మణికొండ

నార్సింగి ఆనంద బేహిల్స్‌లో రూ. 6.20లక్షలకు లడ్డూను దక్కించుకున్న బాస్కబట్ల శ్రీనివాస్ – మణికొండ

శంషాబాద్ రాళ్లగూడ హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన వేలంలో రూ.5.91లక్షలకు లడ్డూను దక్కించుకున్న మాదిరెడ్డి శివారెడ్డి – శంషాబాద్ రూరల్

ఉప్పరిపల్లి వీరాంజనేయ భక్త సమాజ్ వారి ఆధ్వర్యంలోని వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలంలోరూ.10 లక్షలకు లడ్డూను దక్కించుకున్న పోరెడ్డి శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, – బండ్లగూడ, సెప్టెంబర్ 17

బోరబండ చౌరస్తాలో స్వాగత వేదికపై నుంచి ఊరేగింపునకు ఆహ్వానం పలుకుతున్న ప్రతినిధులు

నిమజ్జనానికి ముందు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పత్తికుంటలో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

మధురానగర్‌లో గణేశుడి పూజలో భక్తులు

గణనాథుడి పూజల్లో కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

లడ్డూతో మధన్

ఫిలింనగర్‌లో లడ్డూను దక్కించుకున్న భక్తులు

నర్కూడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూను రూ. 3.4 లక్షలకు దక్కించుకున్న బీఆర్ఎస్ నాయకుడు బుర్కుంట సతీశ్ – శంషాబాద్ రూరల్

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురనగర్‌లోని వినాయకుడి లడ్డూను దండు గణేశ్ దంపతులు రూ.4.50లక్షలకు దక్కించుకున్నారు. –శంషాబాద్ రూరల్

మైలార్‌దేవ్‌పల్లి : హైదర్‌గూడ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ లడ్డూను రూ. 1.26 లక్షలకు దక్కించుకున్న సల్లా ఆదర్శ్‌గౌడ్, సోమారం శ్రీనివాస్

శ్రీవినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశ్ మండపంలో లడ్డూను రూ.1,01,101 కు సొంతం చేసుకున్న అడ్డాల తరుణ్ కుమార్ –జూబ్లీహిల్స్,సెప్టెంబర్17

నిమజ్జనాలను పరిశీలించిన కలెక్టర్

పత్తికుంట వద్ద నిమజ్జనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తదితరులు

బండ్లగూడ,సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జనాలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఆయన రాజేంద్రనగర్‌లోని పత్తికుంటను పరిశీలించి, నిమ జ్జన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడ ఎలాంటి అ వాంచనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయనను గణేశ్ ఉత్సవాల కమిటీ సభ్యుడు వై.శ్రీధర్ శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడాలి : సీపీ అవినాశ్‌మహంతి

వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా ఏర్పా ట్లు పూర్తి చేయాలని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి అన్నారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని కాముని చెరువును పరిశీలించారు. చెరువు జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రూట్‌ను చూపించాలని ఆదేశించారు. శంషాబాద్ డీసీపీ రాజేశ్, ఏసీ పీ శ్రీనివాస్‌రావు, సీఐ బాలరాజు, అధికారులు ఉన్నారు. – శంషాబాద్ రూరల్

భక్తులకు నీటి సరఫరా చేయాలి

నిమజ్జన యాత్రలో భక్తులకు నీటి సరఫరా చేయాలని జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం నిమజ్జన యాత్ర సాగే రూట్‌లలో డివిజన్–6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశం కర్‌తో కలిసి ఆయన పర్యటించారు. – జూబ్లీహిల్స్

పేదల జీవితాల్లో సర్కార్ చెలగాటం

హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ స్వరూప్

హిమాయత్‌నగర్, సెప్టెంబర్17: ప్రజా పాలన అందిస్తా మని ప్రజలను నమ్మించి గద్దెనె క్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దళిత బహు జన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ విమ ర్శించారు. మంగళ వారం హిమా యత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయకుండా హైడ్రా పేరుతో బుల్డోజర్లను పేదల ఇండ్లమీదకు పంపించి వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అప్రజాస్వామిక దోపిడి పాలనతో ఈ ప్రభుత్వం చెలరేగిపోతుందన్నారు. ఈ సమావేశంలో నేతలు చిప్పరి సుబ్బారావు,డాక్టర్ వి.ఎల్.రాజు, జెఎన్‌రావు, శ్రీకాంత్, ఇటికాల గణేశ్, సత్య నారాయణ పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ స్థలంలో అక్రమ పార్కింగ్ దందా

ఐమాక్స్ థియేటర్ పక్కన పార్కింగ్ చేసిన వాహనాలు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17 : హెచ్ఎండీఏ స్థలాల్లో అక్రమ పార్కింగ్ దందా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతి లేకుండానే గుట్టు చప్పుడు కాకుండా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలి సింది. కారుకు వంద, బైకుకు రూ.50 వసూలు చేస్తున్నారని వాహనదారులు తెలిపారు. ఖైరతాబాద్‌లోని ప్రసాద్ ఐమాక్స్ పక్కనే హెచ్ఎండీఏకు సంబంధించిన విలువైన స్థలం ఉంది.ఈ ఖాళీ స్థలంలో ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాలతో పాటు ప్రైవేట్ సంఘాలకు సంబంధించిన సమావే శాలు జరుగుతుంటాయి. అయితే గత కొన్ని రోజులు ఈ స్థలాలు ప్రైవేట్ పార్కింగ్ దందాలకు అడ్డాగా మారిపో యాయి. ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భం లోనూ పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. అధి కార పార్టీకి చెందిన నియోజకవర్గ ప్రజాప్రతినిధి అనుచరులే ఈ దందాకు తెరలేపినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

నిమజ్జనంలో.. ఫోన్ల చోరీలు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 17 : ఎన్టీఆర్ మార్గ్‌లో ఓ వైపు భక్తులు నిమజ్జనాల్లో నిమగ్నమైతే.. దొంగలు వారి చేతు లకు పనిచెప్పారు. సైఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్టీ ఆర్ మార్గ్ వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి సుమారు 50వేల మందికిపైగా హాజరయ్యారు. ఈ క్రమంలో సుమారు 70 ఫోన్ల దొంగతనాలైనట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఓ మహిళ మెడలోని గొలుసు తస్కరిం చిన వారిని వెంటనే పట్టుకొని రికవరీ చేశారు.

వేడుకగా సాగిన శోభయాత్ర..

ఖైరతాబాద్ శ్రీ సప్తముఖ మహాగణపతి నిమజ్జన ఏర్పాట్లు సోమ వారం రాత్రి నుంచే సాగాయి. 9గంటలకు మహా హారతి, కలశపూజలు నిర్వహించిన ఉత్సవ సమితి నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. మంగళ వారం ఉదయం 4గంటలకు బడా గణేశ్‌ను ట్రాయిలర్‌పై చేర్చడంతో శోభాయాత్రకు గణపతి సిద్ధమైంది. 6.32గంటలకు భక్తుల జయజయ ద్వానాల మధ్య శోభయాత్ర ప్రారంభమైంది. మహాగణపతి తుది పూజలు, శోభాయాత్ర ఘనంగా జరిగింది. – ఖైరతాబాద్

సాగు పైనే ఎక్కువ ఉపాధి అవకాశాలు

ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందజేస్తున్న అతిథులు

వ్యవసాయ యూనివర్సిటీ, సెప్టెంబర్ 17 : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్, పోస్టుగ్రాడ్యూయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ అగ్రిబిజినెస్ మేనేజ్ మెంట్‌లో ఉత్తీర్ణులైన 65 మంది విద్యా ర్థులకు డిగ్రీప్రదానం చేశారు. మంగళవారం 8వ కన్వొకేషన్ –2024 వేడుకను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు అందించారు. భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి భగీరథ్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారి భవి ష్యత్ , ఉద్యోగాలు రైతుల సంక్షేమాన్ని ముందంజలో ఉంచాలని సూచిం చారు. ఈ ఏడాది ప్రధాన మంత్రి వికసిత్ భారత్ కళ సాకారం చేయ డంలో కీలక పాత్ర ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో వ్యాపారంలో టెక్నోమేనేజర్లలో మేనేజ్ పాత్ర ను అభినందించారు. మేనే జ్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ జాయింట్ సెక్రెటరీ, ఐఏఎస్ డా. యోగి తారాణా అన్నారు. వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2022–24 బ్యాచ్ పీజీడీఎమ్ (ఏబీఎమ్) నుంచి విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించి, దేశంలోని రైతు సంక్షేమాన్నికి అందరూ కృషిచేయాలని ఆమె సూచిం చారు. ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ డా. ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఐక్యతకు బీఆర్ఎస్ కృషి

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 17 : తెలంగాణ ఐఖ్యతకు బీఆర్ఎస్ కృషి చేస్తుందని ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ అన్నారు. మంగళవారం తెలంగాణ సమైక్య దినోత్సవం సంద ర్భంగా శంషాబాద్ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబే దర్కర్ విగ్రహం ఎదుట తెలంగాణ తల్లి చిత్రపటా నికి పూలమాల వేసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఐఖ్యతతో పాటు తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అనేక అబద్దాలతో అధికారంలోకి వచ్చి 9 నెలలకే ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుందని విమర్శిం చారు. సీఎం రేవత్‌రెడ్డి కేవలం ఆయన పదవి కాపా డుకోవడం కోసం పని చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టడం కోసం విద్వే షాలు రెచ్చగొడుతున్నారని వేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు,శంకర్‌రెడ్డి, హ న్మంతు, రామేశ్, నాగేశ్, మురళి, రాజు, సత్తయ్య, మహేశ్‌యాదవ్, రఘు, రియాజ్‌తో పాటు పలు పురు నాయకులు పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలో తెంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీశ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శివాజీ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

హైదర్‌గూడ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న కార్పొరేటర్ సంగీత

సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి పూలమాలలు వేసిన బీజేపీ నాయకులు – మైలార్‌దేవ్‌పల్లి

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ లోని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ డా. రఘురామిరెడ్డి జాతీయ జండా ఎగురవేశారు. – వ్యవసాయ యూనివర్సిటీ

నార్సింగిలో బీజేపీ నాయకులు భిక్షపతి యాదవ్ ఆధ్యర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంజన్‌కుమార్‌గౌడ్,ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. – మణికొండ

తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిం చారు. డిప్యూటి డైరెక్టర్ అడ్మిన్ సునీత మోహన్,అసిస్టెంట్ డైరె క్టర్‌లు సుదర్శన్,భూపాల్,శ్రీనివాస్,పీటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివా స్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. – బండ్లగూడ

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం నారా యణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. – హిమాయత్‌నగర్

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో జెండాను ఆవిష్కరించిన మేయర్ లతాగౌడ్ – బండ్లగూడ